క్లుప్తంగా

రోడ్ల విస్తరణ పెండింగ్ నిధులు విడుదల

వేంపల్లె : పట్టణంలోని కడప–పులివెందుల, వేంపల్లె–గండి రోడ్డు విస్తరణ కింద బాధితులకు పెండింగ్‌లో ఉన్న రూ.14 కోట్ల నిధులను ఆదివారం ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టర్ విజయరామరాజు, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డిల కృషివల్లే ఈ నిధులు విడుదల అయ్యాయన్నారు. అలాగే గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ కింద ముంపునకు గురయ్యే భూములకు సంబంధించి రైతులకు పరిహారం కింద రూ.8 కోట్లు, అలవలపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కింద రైతులకు రూ.2 కోట్లు వారి ఖాతాలలో జమ అయ్యాయని జెడ్పీటీసీ వెల్లడించారు.

లింగాల ఎస్‌ఐగా రవికుమార్



లింగాల : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా రవికుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పా టుపడతానని.. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎస్‌ఐ తెలిపారు.

అనాథ శవానికి అంత్యక్రియలు



అనాథ మహిళకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులు

వేంపల్లె : స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూరు ఆదివారం మృతి చెందిన అనాథ మహిళ శవానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనాథ మహిళ జయలక్ష్మిని మానవత సంస్థ ప్రతినిధులు ఇటీవల వేంపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ ఆ మహిళ ఆదివారం మృతి చెందింది. మావనత సంస్థ చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు బాలాజీలు తమ మానవత దృక్పథాన్ని చాటారు. మానవత సంస్థ డైరెక్టర్ పి.గోవర్ధన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సైనికుల త్యాగాలు అజరామరం



మాజీ సైనికుడిని సత్కరిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : దేశ సరిహద్దులలో సైనికుల త్యాగాలు అజరామరమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికోద్యోగులను వారు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిశోర్, ఖాదర్ బాష, చంద్రమౌళి, మహిళా కౌన్సిలర్లు, వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘు, మెప్మా సిబ్బంది, మాజీ సైనికులు పాల్గొన్నారు.

యువత సేవకు పునరంకితం కావాలి



దివ్యాంగులకు వాటర్ క్యాన్‌లను పంపిణీ చేస్తున్న అర్బన్ సీఐ రాజు

పులివెందుల టౌన్ : యువత సేవకు పునరంకితం కావాలని అర్బన్ సీఐ రాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు జశ్వంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు వాటర్ క్యాన్లను అర్బన్ సీఐ రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, వైఎస్సార్ సీపీ యువ నాయకులు యోహాన్, మహి, అనిల్, బషీర్ సిద్దారెడ్డి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

జమ్మలమడుగు రూరల్ : మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామంలో అంకాలమ్మగుడి సమీపంలో జూదమాడుతున్న 6 మందిని అరెస్ట్ చేసి వారి వద్దనుంచి రూ.19,100 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సుబ్బారావు తెలిపారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

చాపాడు : ధ్యానం చేసుకోవటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన రామచంద్ర మిషన్ ధాన్య కేంద్రాన్ని ఆదివారం నాగార్జునరెడ్డి సందర్శించారు.

పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం



వంగల మాధవి రామాంజనేయులరెడ్డి

జమ్మలమడుగు : ముద్దనూరు మండలం కొలవలి గ్రామంలో వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థినిగా బొలిశెట్టి మారుతి సమీప ప్రత్యర్థి బొలిశెట్టి సుధామణిపై 589 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందింది. మొత్తం 1294 మంది ఓటర్లు ఉండగా అందులో 1105 ఓట్లు నమోదు అయ్యాయి. అందులో బొలిశెట్టి మారుతికి 846 ఓట్లు రాగా బొలిశెట్టి సుధామణికి 257 ఓట్లు, మరో అభ్యర్థి బొలిశెట్టి వెంకటసుబ్బమ్మకు 2 ఓట్లు నమోదు అయ్యాయి. మరో నాలుగు ఓట్లు చెల్లకుండపోయాయి. దీంతో వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థి బొలిశెట్టి మారుతి ఏకంగా 589 ఓట్ల మెజార్టీతో గెలిపొందింది. అలాగే ముద్దనూరు మండలంలోని కొత్తపల్లిలో 6వ వార్డుకు వెన్నపూస రామాంజనేయులరెడ్డి, యామ వరం 6వ వార్డు సభ్యుడిగా వంగల మాధవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పెద్దముడియం మండలంలో...



బాలఓబుళమ్మ పి.చౌడయ్య

మండలంలో మేడిదిన్నె గ్రామం సర్పంచ్‌గా పొన్నపురెడ్డి శంతన్‌కుమార్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎంపిక కా గా, 8వ వార్డు మెంబర్ బాల ఓబుళమ్మ వైఎస్సార్‌సీపీ తరపునుంచి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అలాగే జె.కొత్తపల్లి ఆరవ వార్డు నుంచి పి.చౌడయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అలాగే జె.కొట్టాలపల్లిలో టీడీపీ అభ్యర్థి మేషా వెంకటేశు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

ఇడుపులపాయ సర్పంచ్ నాగమ్మ ఏకగ్రీవ ఎన్నిక



శ్రీరాములు సుజాత

వేంపల్లె : మండలంలోని ఇడుపులపాయ గ్రామ పంచాయతీ సర్పంచ్ తుమ్మలూరు నాగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమశేఖరరెడ్డి తెలిపారు. అలాగే ఇడుపులపాయ 1వ వా ర్డు మెంబర్‌గా కోలా శ్రీరాములు, టి.వెలమవారి పల్లె గ్రామ పంచాయతీ 3వ వార్డు మెంబర్‌గా దొంతిరెడ్డి సుజాత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చక్రాయపేటలో 5 వార్డు మెంబర్లు ఏకగ్రీవం



వాసుదేవరెడ్డి మహమ్మద్ రఫీ రమాదేవి



రాజమ్మ వరాలు

చక్రాయపేట : మండలంలో పలు స్థానాల్లో ఖాళీగా ఉన్న 5 వార్డు మెంబర్లకు వైఎస్‌ఆర్‌సీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని చక్రాయపేట గ్రామ పంచాయతీలో 10వ వార్డు(జనరల్) స్థానానికి ఎస్సీకి చెందిన మల్లేపల్లె రమాదేవి, 11వ వార్డు (బీసీ) స్థానానికి షేక్ మహమ్మద్‌రఫీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సురభి పంచాయతీలో 11వ వార్డుకు(బీసీ)స్థానంలో వరాలు మరి యు 13వ వార్డు(బీసీ) స్థానానికి ఉమ్మడి రాజమ్మ, గడ్డంవారిపల్లె పంచాయతీలో 5వ వార్డు(జనరల్) సీపీ వాసుదేవరెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 5 వార్డులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఎన్నికల అధికారులు వారిని ఏకగ్రీవంగా ప్రకటించారు.

రెండు వార్డులు ఏకగ్రీవం



నరేంద్రారెడ్డి లక్ష్మీకాంత

చింతకొమ్మదిన్నె : మడలంలోని రసూల్‌పల్లి పంచాయతీలోని 7వ వార్డుకు, బుగ్గలపల్లి పంచాయతీ పరిధిలోని 9వ వార్డుకు వైఎస్‌ఆర్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు గంగిరెడ్డి నరేంద్రారెడ్డి, రాజుల లక్ష్మీకాంతలు ఏకగ్రీంగా ఎన్నికైనట్లు ఎంపీడీవో జి. రవికుమార్‌రెడ్డి తెలిపారు.

రెండు వార్డులకు వైఎస్‌ఆర్‌సీపీకి ఏకగ్రీవం



విజయ సుబ్బమ్మ

వల్లూరు : మండలంలోని అంబవరం, దిగువపల్లె గ్రామ పంచాయతీల్లోని రెండు వార్డులను వైఎస్‌ఆర్‌సీపీ ఏకగ్రీవంగా గెలుచుకుంది. అంబవరం గ్రామ పంచాయతీ పరిధిలోని 6వ వార్డు నుంచి వైఎస్‌ఆర్‌సీపీ మద్దతుతో చెంచిరెడ్డిగారి విజయ, దిగువపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని 10వార్డు నుంచి వైఎస్‌ఆర్‌సీపీ మద్దతుతో నాదెండ్ల సుబ్బమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

వార్డు మెంబర్ల ఎన్నికలు ఏకగ్రీవం



బి.రమణారెడ్డి

తొండూరు : మండలానికి సంబంధించి నాలుగు పంచాయతీల వార్డు మెంబర్ల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. తొండూరు పంచాయతీ పరిధిలోని 5వ వార్డు మెంబర్‌కు బి.రమణారెడ్డి, గుండ్లమడుగు గ్రామ పంచాయతీలోని 3వ వార్డుకు కె.మాధవరెడ్డి, పాలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 8వ వార్డుకు వి.అంజనమ్మలు వైఎస్సార్‌సీపీ తరపున ఒక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేయడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.

రెండు వార్డులు కైవసం

వీరపునాయునిపల్లె : ఎస్.పాలగిరి పంచాయతీ పరిధిలోని 6వ వార్డుకు నేలతిమ్మాయపల్లె షేక్ మాబున్ని, వెల్దుర్తి పంచాయతీ పరిధిలోని 9వ వార్డుకు అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కంచెర్ల వెంకటరెడ్డి నామినేషన్లు వేశారు. వీరికి పోటీ నామినేషన్లు దాఖలు కాక పోవడంతో వీరిని ఏకగ్రీవంగా ఎంపికచేసినట్లు ఈఓపీఆర్‌డీ శ్రీనివాసులు తెలిపారు.

బయనపల్లి ఉప ఎన్నిక ఏకగ్రీవం



తుంగ కుమారి

చెన్నూరు : మండలంలోని బయనపల్లె గ్రామపంచాయతీలోని 9వ వార్డు వైఎస్సార్‌సీపీ మద్దతుదారురాలు తుంగ కుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తుంగకుమారి మాట్లాడుతూ నా విజయానికి కృషి చేసిన ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

వార్డు మెంబర్ ఏకగ్రీవం



వినుకొండ ఖుషిదా

సింహాద్రిపురం : మండల పరిధిలోని నంద్యాలంపల్లె పంచాయతీ 3వ వార్డుకు గ్రామానికి చెందిన వినుకొండ ఖుషిదా నామినేషన్ ఒక్కటే రావడంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నికైందని ఈఓపీఆర్డీ పద్మనాభరెడ్డి తెలిపారు.

లింగాలలో..



జి.నగేష్

లింగాల : మండలంలోని పెద్దకుడాల గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డుకు వైఎస్సార్‌సీపీకి చెందిన జి.నగేష్ ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవమైంది.

కమలాపురంలో..

కమలాపురం : మండలంలోని టి.చదిపిరాళ్ల, సంబటూరు గ్రామాల్లో జరిగిన వార్డు సభ్యుల ఉప ఎన్నికలో రెండు ఏకగ్రీవం అయ్యాయి. చదిపిరాళ్ల పంచాయితీలో ఒకటో వార్డుకు వైఎస్సార్‌సీపీ మద్దతు దారు ముద్దనూరు చిన్న బాలమ్మ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవం అయ్యాయి. అలాగే సంబటూరులో 4వ వార్డుకు దువ్వూరు అనిల్‌కుమార్ ఒక్కరే నామినేషన్ పత్రాలు దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు.

సంక్షేమ పథకాలే గెలిపించాయి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : సంక్షేమ పథకాలే పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ప్రభంజనాన్ని సృష్టించాయని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్ మనోహర్‌రెడ్డి స్వగృహంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిశోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు రసూల్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఆయన అందిస్తున్న పాలనపై ప్రజలకు ఎనలేని విశ్వాసం, నమ్మకం ఉన్నాయని... దీనికి పంచాయతీ ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం వార్డులో సైతం తాను బలపరిచిన అభ్యర్థి ఓటమి పాలవ్వడం చంద్రబాబు నాయకత్వానికి సిగ్గుచేటు అన్నారు. మీరు పుంగనూరు వంటి ఘటనలతో, అమలుకానీ అబద్ధాల మ్యానిఫెస్టో ప్రకటించినా, పోలీసు అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసినా, ఇరుకు సందుల్లో సభలు ఏర్పాటు చేసి మభ్యపెట్టినా ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మరోసారి తేటతెల్లమైందన్నారు. దీన్ని బట్టి 2024 ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ ప్రజల సంపూర్ణ మద్దతుతో కుప్పంతో సహా 175 స్థానాలలో ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయ దుందుభి

పులివెందుల : ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయ దుందుభి మ్రోగించిందని పులివెందుల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎవరెన్ని పాదయాత్రలు చేసినా, ఎవరెన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపు ఉన్నారనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలనకు ప్రజల సంపూర్ణ మద్దతు పలుకుతున్నారన్నారు. చంద్రబాబు తన సొంత నియోజకవర్గంలోని వార్డులో అభ్యర్థిని గెలిపించుకోలేనిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కమలాపురంలో దర్గా కాంప్లెక్స్ వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : కమలాపురం ఎమ్మెల్యే పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అనాథ బాలుర ఛాత్రాలయంలో విద్యార్థులతో కేక్‌కట్ చేయించి వారికి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 38 మంది వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. ఇస్మాయిల్ యువసేన ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డు నుంచి సంబటూరు బస్టాండు వరకు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, గంగాధర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, గండి భాస్కర్, జగన్‌మోహన్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, మస్తానయ్య, ఇర్ఫాన్, ఫయాజ్ సాహెబ్, నిఖిల్‌రెడ్డి, జావీద్, సురేష్, సుబ్బన్న, విజయేంద్రారెడ్డి, మోనార్క్, షావలి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో

వల్లూరు : మండల వ్యాప్తంగా ఆదివారం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నల్లపురెడ్డిపల్లెలో వైఎస్‌ఆర్‌సీపీ నేత పీ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం పలికి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు విశ్వనాథరెడ్డి, ఓబుల్ రెడ్డి, అమర్‌నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని వేలాది మంది అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మిత్రులు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంతోషంగా వుందన్నారు.

చెన్నూరులో

చెన్నూరు : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బీసీ, మైనార్టీ వర్గాల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎస్సీ హాస్టల్‌లో సన్రైజ్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రమ్యతరెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. లారెన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ కరీముల్లా ఆధ్వర్యంలో అన్నదాన నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

పెండ్లిమర్రిలో

పెండ్లిమర్రి : ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం పెండ్లిమర్రిలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీని చేశారు. మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, మండల బూత్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్, మాజీ సర్పంచ్‌లు రఘనాథ్‌రెడ్డి, రాజారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, ఉస్సేన్, లక్ష్మిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం మండల కన్వీనర్ రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ప్రభుత్వ బాలుర వసతి గృహంలో కేక్ కట్ చేయడంతో పాటు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ గల్ఫ్ ప్రతినిధి బాబూరాయుడు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె :

చింతకొమ్మదిన్నె : కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం చింతకొమ్మదిన్నె మండల వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున కడప నగరంలోని ఆయన నివాసానికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం కడప–రాయచోటి ప్రధాన రహదారిలోని వైఎస్‌ఆర్ సర్కిల్‌లోని వైఎస్‌ఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళాయాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉప మండలాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, సర్పంచ్‌లు సురేంద్రారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వల్లూరు : తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు



పల్లెనిద్ర నిర్వహిస్తున్న ఎస్‌ఐ, తదితరులు

వల్లూరు : ప్రజలు సైబర్ నేరాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి లోన్ యాప్స్ మాయలో పడి మోసపోవద్దని ఎస్‌ఐ పెద్దఓబన్న సూచించారు. మండలంలోని పుష్పగిరి గ్రామంలో ఆదివారం ఆయన తన సిబ్బందితో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో విస్తృతంగా తనిఖీలను నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలతో గ్రామ సభను నిర్వహించి సైబర్ నేరాలు, ఓటీపీ ఫ్రాడ్ వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అంసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు తెలియచేయాలని సూచించారు.

కసనూరులో పల్లెనిద్ర, కార్డన్ అండ్ సెర్చ్

సింహాద్రిపురం : మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన కసనూరులో శనివారం రాత్రి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పల్లెనిద్ర, కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని ఆదివారం వేకువ జామున ఎస్‌ఐ రోషన్, పోలీసులు నిర్వహించారు. గ్రామంలోని కలాల్లోని గడ్డి వాములు, ఇంటింటిని క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామ నాయకులతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ హాజిబాషా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నాగుల చవితి



పులివెందులలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు



వల్లూరు : నాగులకు పూజలు చేస్తున్న మహిళలు

పులివెందుల టౌన్, రూరల్ : నాగుల చవితి పండుగను పురస్కరించుకుని ఆదివారం మహిళలు పుట్టకు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న మహిళలు కంకణాలు ధరించారు. నాగ పంచమి వరకు ఉపవాస దీక్షలు కొనసాగించి తర్వాత పుట్టలో పాలు, కొబ్బెర, బెల్లం వేసి ఉపవాస దీక్షలు విరమిస్తారు. పట్టణంలోని తూర్పు ఆంజనేయస్వామి, మిట్టమల్లేశ్వరస్వామి ఆలయంలోని నాగులకట్ట, కోతి సమాధి, బ్రాహ్మణపల్లెరోడ్డులోని నాగుల కట్ట, పార్నపల్లెరోడ్డు షిర్డిసాయిబాబా ఆలయంలోని నాగులపుట్ట, నాగుల కట్టల వద్ద, అలాగే తదితర ప్రాంతాలలోని పుట్టల వద్ద మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నాగుల చవితిని ఘనంగా జరుపుకున్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని పలు గ్రామాలలో భక్తులు ఆదివారం నాగుల చవితి పండుగను భక్తి శ్రద్దలతో నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే నాగులకు, పుట్టలకు ఉపవాస దీక్షలను చేపట్టారు. కొందరు మహిళలు ఆలయాల వద్ద వున్న నాగులకు పోగులు చుట్టి, పత్తి వత్తులను, నాగుల చీరలను వుంచి పూజలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పుట్టలను పసుపు, కుంకుమలతో అలంకరించి పోగులు చుట్టి పూజలు చేశారు. సలి పిండి, నువ్వుల పిండి, పెసర బేడలు, బియ్యం, కొబ్బెర, బెల్లంలను నాగులు, పుట్టలకు సమర్పించి ప్రసాదాలుగా పంచి పెట్టారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని గ్రామాల్లో ఆదివారం నాగులచవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుట్టలో పాలు పోసి, నూలు పోగులు చుట్టి, నైవేద్యం పెట్టి పూజించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు రూరల్ : పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల నాగులచవితిని పురస్కరించుకుని వేకువజామున నుంచే పుణ్యస్నానాలు ఆచరించి కుటుంబ సభ్యులతో కలసి నాగుల పుట్టవద్దకు వెళ్లి తమ భక్తిని చాటుకున్నారు. పట్టణంలోని నాగల కట్ట, ముద్దనూరు రహదారి, శివాలయం తదితర ఆలయాలకు భక్తులు తరలివచ్చారు.

భవన నిర్మాణ కార్మికుడికి నివాళులు



అన్నరెడ్డి శివారెడ్డికి నివాళులర్పిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు

కడప కల్చరల్ : కడప నగరం ఎర్రముక్కపల్లెకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు అన్నరెడ్డి శివారెడ్డికి భవన నిర్మాణ కార్మికుల సంఘం ప్రతినిధులు నివాళులర్పించారు. ఆదివారం సంఘం ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాసులుతో కలిసి వారు సంస్థ కార్యాలయం వద్ద ఇటీవల ఆకస్మికంగా మరణించిన అన్నరెడ్డి శివారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివారెడ్డి సంఘం సంక్షేమానికి కార్మిక వర్గ ప్రతినిధిగా చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, కోశాధికారి యల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, రమణయాదవ్, రామయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 29న ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్–2023



మారథాన్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రాలను విడుదల చేస్తున్న ఐఆర్‌ఎస్ అధికారి రామనాథరెడ్డి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రొద్దుటూరు హాఫ్ మారథాన్–2023 ఐరన్‌మ్యాన్ రన్ ఫర్ యూనిటీని అక్టోబర్ 29న ఉదయం 6గంటలకు రాయల్‌కౌంటీ బైపాస్ వద్ద నుంచి నిర్వహించనున్నట్లు ఐఆర్‌ఎస్ అధికారి ఉండేల రామనాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక రాయల్ కౌంటీ రిసార్ట్స్‌లో ఆదివారం మారథాన్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు సేవాంష్ ట్రస్ట్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పెద్ద పెద్ద నగరాలు, పట్టణాలలో మాత్రమే ఈ పోటీలను నిర్వహిస్తారని తాము గతేడాది పట్టణంలో నిర్వహించిన హాఫ్ మారథాన్‌కు విశేష స్పందన లభించిందన్నారు. ఈ పరుగు పోటీల్లో పాల్గొనే వారు అక్టోబర్ 15వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 9177739100, 8019880995 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సేవాంష్ ట్రస్ట్ కోశాధికారి వద్ది మురళి, కార్యనిర్వాహకులు అహమర్‌బాషా, ప్రసాదరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రభుకుమార్ పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

చింతకొమ్మదిన్నె : కొత్తపేట–బుగ్గలేటిపల్లి సరిహద్దుల్లోని గంగమ్మతల్లి ఆలయంలో ఆదివారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఛైర్మన్ పార్వతమ్మగారి విశ్వనాథ్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణ అధికారి సురేష్‌కుమార్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు.

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని అచ్చివెల్లి గ్రామ సమీపంలో వెలిసిన అచ్చివెల్లి గంగమ్మను ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.